08ATP27_08ATP27.qxd 09-01-2026 PM 10:39 Page 1



# ఏవీఆర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

-సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా భోగి మంటలు హరిదాసు వేషధారణలు, -పాఠశాల ఆవరణంలో రంగు రంగుల ముగ్గులు వేసిన విద్యార్థినులు




ముందస్తు సంక్రాంతి పర్వదిన వేడుకలు జరుపుకుంటున్న దృశ్యాలు

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ విక్రమ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయినులు పాఠశాల ఆవరణంలో రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి పూజలు నిర్వహించారు. చిన్నారుల పలువురు హరిదాసు వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలువగా వారికి అనాధిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం ధాన్యం పోసి ఆశీర్వచనాలు అందుకున్నారు. పాఠశాల ఆవరణంలో భోగి మంటలు వేసి, పొంగలి తయారు చేసి అందరికీ పంచి పెట్టారు. విద్యార్థులకు గాలిపటాలు ఎగురవేసే పోటీలు నిర్వహించగా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విక్రమ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతికి, సం ప్రదాయానికి ప్రతీకగా నిలిచే పండగని 3 రోజుల పండుగలో ఒక్కో రోజు ఒక్కో విశిష్టత ఉందని వివరించారు.

# రాకెట్ల పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్

-గర్భవతులకు భోజన వసతి కల్పించిన ఆదర్శ రైతు నెట్టం రమణ



రాకెట్ల పీహెచ్‌సీలో నిర్వహించిన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో శుక్రవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం జరిగింది. పీహెచ్‌సీ వైద్యాధికారి



గర్భవతులకు అన్నదానం నిర్వహిస్తున్న ఆదర్శ రైతు నెట్టం రమణ

డాక్టర్ వెంకటేష్‌నాయక్ సిబ్బంది గర్భిణీ మహిళలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ గర్భిణీ మహిళలు నిత్యం పౌష్టికాహారం భుజించాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఆసుపత్రుల్లో కాన్పులే సురక్షిమని వివరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఆదర్శ రైతు నెట్టం రమణ గర్భవతులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెచ్‌ఈవో మహమ్మద్ షఫీ, హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్‌ఎంలు, స్టాఫ్ నర్సులు జీనతున్నీసా, సునీత, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ విజయప్రసాద్, సీహెచ్‌వోలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యశోద స్కూల్, పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో అంబరాన్ని అంటిని సంక్రాంతి సంబరాలు




యశోద పాఠశాలలో సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్న విద్యార్థులు

ధర్మవరంటౌన్, జనవరి 9 ప్రభాతవార్త

పట్టణంలోని యశోద పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. పాఠశాలలో సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలుపుతూ లక్ష్మీదేవిని విద్యార్థులు పూజించారు. విద్యార్థులు ప్రసంగం, నాటకాలు, బోగిమంటలు, ఎద్దులబండ్లు, విద్యార్థుల నృ త్యాలు ప్రదర్శించారు. అనంతరం కరస్పాండెంట్ మల్లికార్జున మాట్లాడుతూ..... సంక్రాంతిపండుగ అనేది రైతులందరూ ఆనందంతో ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అన్నారు. బోగిమంటలనేవి మనలోఉన్న అహంకారాన్ని వదిలి సూర్యుడిలా వెలుగు ప్రసాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో



పద్మావతి మహిళ డిగ్రీకళాశాలలో ముగ్గులు పోటీలలో పాల్గొన్న విద్యార్థినిలు

పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపల్ అనూప్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పద్మావతి మహిళా డిగ్రీకళాశాలలో: స్థానిక పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయం నుంచి విద్యార్థినిలు రంగురంగుల హరివిల్లులతో శోభాయమానంగా ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి మన తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేవిధంగా బసవన్న, హరిదాసు, గొబ్బెమ్మలు, పతంగులు, పాలపొంగులు, ఎడ్లబండ్లు, పంటకోతలు, చెరకు,గుమ్మడి, రేగుపండ్లు ప్రతిబింబించేలా సుందరంగా ముగ్గులను వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రిన్సిపల్ మల్లికార్జున అందజేశారు.

# రైతు సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయం



రైతు పట్టాదార పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

డి.హిరెహాళ్ జనవరి 9 ప్రభాతవార్త

రైతు సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలనాధక్షతతో ముందుకు సాగుతోందని తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం డి.హిరెహాళ్ మండలం ఓబులాపురంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఎం. తాయప్ప, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ఛైర్మన్ రామాంజనేయులు, తెదేపా శ్రేణులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు మంజూరు చేసిన రాజముద్ర పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ భూ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా మండల పరిధిలోని రైతులకు రాజు ముద్ర పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఓబులాపురం గ్రామ రైతులకు 542 రాజముద్ర పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. రైతు పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగిస్తూ కూటమి ప్రభుత్వం రాజముద్రతో పాసు పుస్తకాలు ముద్రించిన పుస్తకాలను రైతులక పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం మాజీ సర్పంచు వెంకటేశులు, యూనిట్ ఇంచార్జ్. రామకృష్ణ, తెలుగుదేశం లీడర్లు సోమనగౌడ, విరుపాక్షిగౌడ్, స్టోర్ డీలర్ బించే బసప్ప. బసవరాజ్, కోటి బసవ, ట్రాక్టర్ రామీ, రాజు, కందరు దుర్గప్ప, వీఆర్వో బాలాజీ నాయక్, పంచాయతీ నాగరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, జనవరి 09, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువు లోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా భోగిమంటలతో ముత్యాల ముగ్గులతో విద్యార్థులు ఉపాధ్యాయులు పండుగ వాతావరణాన్ని తలపించేలా పాఠశాల మైదానాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాలకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను ,భోగి ,మకర సంక్రాంతి కనుమ పండుగల ఆవశ్యకతను ఉద్దేశాన్ని పిల్లలకు చక్కగా వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్క ృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో డీన్ వసంత్ కుమార్ ప్రైమరీ ప్రైమరీ, ప్రీప్రైమరీ ఇన్చార్జిలు భార్గవి, జ్యోతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఓబుల్ రెడ్డి , లిఖిల్ , హరి ప్రసాద్ దేవి, పద్మజ సుధా తులసి గౌసియా పాల్గొన్నారు.

# హక్కులకై ఉద్యమించు పోరాడు




మానవహక్కులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఐ.ఏ.ఏ.ఒ సభ్యులు

డి.హిరెహాళ్ జనవరి 9 ప్రభాతవార్త

మానవులు తమ హక్కులకై ఉద్యమించి పోరాటాలతో సాధించుకోవాల్సిన విషయాలపై ఇండియన్ యాక్ట్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు అయ్యంకి సురేష్ బాబు అవగాహన కల్పించారు. శుక్రవారం డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఐ.ఏ.ఏ.ఒ రాయలసీమ రీజినల్ ఛైర్మన్ బొమ్మిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో అయ్యంకి ముఖ్యఅతిథిగా పాల్గొని మానవ హక్కులకు సంబంధించి పలు విషయాలను వివరించారు. ప్రతి వ్యక్తి తమ హక్కుల కోసం ఉద్యమించి పోరాడినప్పుడే సాధించుకోవడం సాధ్యమవుతుం దని అంతకంటే ముందు హక్కులు గురించి పూర్తిగా తెలుసుకున్నప్పుడే సాధించుకోవడం సాధ్యమవుతుందని ఆయన వారికి సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ఎస్సీ, ఎస్టీ యాక్ట్ గురించి నియమ నిబంధనలు తదితర అంశాలను కూలంకుషంగా సభలో వివరించారు. షెడ్యూల్డ్ కులాల ప్రాంతంలోని అణగారిన వర్గలకు షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్‌తెగల ఆకృతులనిరోధకచట్టం 1989 సెక్షన్ 3 ప్రకారము అకృత్యాలకు పాల్పడే వారిని నీరసలుగా ప్రకటించవచ్చని సూచించారు. అనారోగ్యకరమైన పదార్థాలనుఉద్దేశపూర్వకంగా త్రాగించుట,నివాస గృహాలు లేక ప్రాంగణాలలో మలమూత్రలను, మురుగునీటిని, మృత కళేబరములను పారవేయడం, మెడలోచెప్పులదండ వేయడం చట్ట వ్యతిరేక కార్యక్రమాలని ఆయన తెలిపారు. నగ్నంగా, అర్ధ నగ్నంగా ఊరేగించడం, వస్త్ర హరణం, గుండుగీయించడం, మీసాలనుతొలగించడం, ముఖానికిరంగులు పూయడం, వ్యవసాయ భూములు, నివేసిన స్థలాల నుండి వెళ్ళగొట్టడం దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లేనని అలాంటి వారిపై చట్ట పరంగా చేపట్టే చర్యలు తదితర అంశాలను ఆయన వివరించారు. అక్రమంగా ఫంటను ధ్వంసం చెయ్యడం ఫలసాయాన్ని అక్రమముగా తీసుకు పోవడం, నీటి హక్కులకు భంగం కలిగించడం, చంపుతానని, గాయపరుస్తానని, నష్టపరుస్తానని భయపెట్టడం లాంటి ఘటనలను చట్ట వ్యతిరేకమేనన్నారు. భూములకు సంభందించిన దొంగ రికార్డ్స్ సృష్టించడం, భిక్షాటన, విట్టి చాకిరి చేయించడం, మానవ శరీరాలు జంతు కళేబరాలు పూడ్చి పెట్టాలని, తోలు వలవాలని పనులు చేయియలని బలవంతం చేయడం, బలవంతంగా పాకీ పని చేయించడం నేరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బసవరాజు పాల్గొన్నారు.

# బాలికల జూనియర్ కళాశాలకు ఫ్రిజ్ వితరణ



బాలికల కాలేజీకి ఫ్రిజ్ వితరణ చేస్తున్న చేనేత వ్యాపారి

ధర్మవరంటౌన్, జనవరి 9 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ బాలికలజూనియర్ కళాశాలకు చేనేత వ్యాపారి దత్తశివ ఫ్రిజ్ వితరణ చేసి కళాశాల ప్రిన్సిపల్ వనితావాణి తెలిపారు. కళాశాలలో ఎంఎల్ టీ ల్యాబ్ కు చేనేత వ్యాపారి దత్తశివ రూ.15వేలు విలువ చేసే ఫ్రిజ్ ను కళాశాల అభివృద్ధికమిటి ఛైర్మన్ బండివేణుగోపాల్, ప్రిన్సిపల్ వనితావాణికి వితరణ చేశారు.దీంతో వారు అధ్యాపకులు దాతకు కృ తజ్ఞతలు తెలిపారు.

# అంగ రంగ వైభవంగా సంక్రాంతి ముందస్తు వేడుకలు..!

-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉట్టిపడిన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు -ఉత్సాహంగా ముగ్గుల పోటీలు, పొంగలి తయారీ, భోగి మంటలు -హాజరైన బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య



ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో రంగు రంగల ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు దృశ్యాలు, భోగి మంటలు వద్ద విద్యార్థినులు, ప్రిన్సిపాల్, సిబ్బంది

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకలు రంగ రంగ వైభవంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినా రాయణ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత విభాగం సంయుక్తంగా నిర్వహిం చిన వేడుకలకు బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య ముఖ్య అతిథిగాహాజరయ్యారు. తెలుగు సంస్క ృతి ఉట్టిపడేలా జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ మొదలు, అధ్యాపకులు, విద్యార్థినులు సంప్రదా య దుస్తులు ధరించి పాల్గొన్నారు. విద్యార్థినులు ముగ్గుల పోటీలో ఎంతో ఉత్సాహంగా పాల్గొనగా కళాశాల ఆవరణంలో రంగు రంగుల ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలు పెట్టి పూజలు నిర్వహించారు. కళాశాల ముందు భాగంలో భోగి



కార్యక్రమంలో మాట్లాడుతున్న బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య

మంటలు వేసి, పొంగలిని తయారు చేసి అందరికీ పంచి పెట్టారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి దగ్గుపాటి సౌభాగ్య మాట్లాడుతూ హిందూవులు జరుపుకునే పండుగల్లో అత్యంత ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన రోజును మకర సంక్రాంతిగా జరుపుకొంటున్నామన్నారు. రైతులు పండించిన పంటలు ఇళ్లకు చేరుతాయి కాబట్టి పండుగను విందులు, వినోదాలతో అందరూ సంతోషంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హిందీ అధ్యాపకులు డా॥జి.కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎం.పరమేష్, అధ్యాపకులు డా॥అయ్యన్న, రాజేష్, సిరాజ్ అలిఖాన్, రాజశేఖర్, నీలి వెంకటేశులు, డా॥రమేష్‌బాబు, ప్రశాంత్, రామాంజినేయులు, ప్రభాకర్, నాగేందర్‌రెడ్డి, సీతారాం గుప్త, గాయత్రి, నారాయణస్వామి, నాగేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూపా రాజా పీసిఎంఆర్ , వంశీకృష్ణ నోబుల్ స్కూల్‌లలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



రూపా రాజా పీసిఎంఆర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్న విద్యార్థులు , వంశీకృష్ణ నోబుల్ స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్న స్కూల్ యాజమాన్యం, విద్యార్థినిలు

ధర్మవరంటౌన్, జనవరి 9 ప్రభాతవార్త

పట్టణంలోని పి సి ఎం ఆర్, వంశీకృష్ణ నోబుల్ స్కూల్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. పాఠశాలలో సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలుపుతూ లక్ష్మీదేవిని విద్యార్థులు పూజించారు.విద్యార్థులు ప్రసంగం, నాటకాలు,బోగిమంటలు, రంగురంగుల గాలిపటాలు, ఎద్దులబండ్లు, విద్యార్థుల నృత్యాలు ప్రదర్శించారు. అనంతరం రూప రాజా పీ సి ఎం ఆర్ పాఠశాల ఛైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడు తూ... రైతులకు పంటలు చేతికొచ్చే కాలం ఇది సంపదను, ఆనందాన్ని కుటుంబంతో సమాజంతో పంచుకొని సంతోషించే వేడుకలు ఎంతో సందడి చేస్తాయి పండుగలలో ఆధ్యాత్మికతతో పాటు మానవ సంబంధాలు మన సంస్క ృతి, సంప్రదాయాలు కలిసి ఉంటాయి. రైతులు కష్టపడి పండించిన పంట ఇళ్లకు చేరే సమయం ఇది ధాన్య లక్ష్మి కి స్వాగతం చెప్పేందుకు ఇంటి ముందు అందమైన రంగువల్లులు దర్శనమిస్తాయి. మనుషులు ప్రకృతి పట్ల కృతజ్ఞత ప్రేమను ప్రకటించే పండుగలో సంక్రాంతికి ప్రాధాన్యముందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారువంశీకృష్ణ నోబుల్ స్కూల్ మెయిన్ బ్రాంచ్ నందు : పుట్టపర్తి రోడ్డు వెళ్లే రహదారిలో ఉన్న వంశీకృష్ణ నోబుల్ స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయం నుంచి విద్యార్థినిలు రంగురంగుల హరివిల్లులతో శోభాయమానంగా ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి మన తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేవిధంగా బసవన్న, హరిదాసు, గొబ్బెమ్మలు, పతంగులు, పాలపొంగులు, ఎడ్లబండ్లు, పంటకోతలు, చెరకు,గుమ్మడి, రేగుపండ్లు ప్రతిబింబించేలా సుందరంగా ముగ్గులను వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను పాఠశాల వ్యవస్థాపకులు బీరే గోపాలకృష్ణ, కరస్పాండెంట్ బీరే వంశీకృష్ణ, అందజేశారు. అనంతరం పాఠశాల వ్యవస్థాపకులు బీరే గోపాలకృష్ణ మాట్లాడుతూ..... సంక్రాంతి సంబరాలు ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జై భీమ్ భారత్ పార్టీ మండల నూతన కమిటీ ఎన్నిక

-మండల అధ్యక్షుడిగా అనీఫ్, ప్రధాన కార్యదర్శిగా సునీల్‌కుమార్

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త



జై భీమ్ భారత్ పార్టీ మండల నూతన కమిటీ బాధ్యులతో జిల్లా కో కన్వీనర్ కురుబ నారాయణ

జైభీమ్ భారత్ పార్టీ ఉరవకొండ మండల కమిటీను ఎన్నుకోవడం జరిగిందని పార్టీ జిల్లా కో కన్వీనర్ కురుబ నారాయణ తెలిపారు. పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ఆర్.రామప్పనాయక్ పర్యవేక్షణలో శుక్రవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో సమావేశం నిర్వహించిన నూతన కమిటీను ఎన్నుకున్నామన్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా అనీఫ్, ఉపాధ్యక్షుడిగా బోయ మధు, ప్రధాన కార్యదర్శిగా బెస్త సునీల్‌కుమార్, కార్యదర్శిగా షేక్‌వన్నూర్, కోశాధికారిగా బెస్త నరేష్, ప్రచార కార్యదర్శిగా బెస్తసుధాకర్‌ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా అధ్యక్షురాలు మైమున, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా భద్రతపై అవగాహన సదస్సు

అగళి, జనవరి 9 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న సిఐ రాజ్‌కుమార్, ఎస్ఐ శోభరాణి

మధూడి గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సును ఎస్ఐ శోభరాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర సిఐ రాజ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మహిళల భద్రత, బాల్య వివాహాలు, రోడ్డుభద్రత తదితరవిషయాలపై అవగాహనకల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ ధరించాలని, ఇన్సురెన్స్ తప్పని సరిగా ఉండాలని సిఐ ప్రజలకుసూచించారు. వీరి వెంట గ్రామస్తులు ఉన్నారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తున్న ఎంఈఓ,ఉపాధ్యాయులు

తాడిమర్రి జనవరి 9 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని దాడితోట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ లు కృష్ణమోహన్, వెంకటేశ్వర్లు హాజరై సాంప్రదాయ దుస్తులు ధరించి సాంస్క ృతిక కార్యక్రమాలతో పాటు భోగి మంటలు, ముగ్గులు, ఆటలు,పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.విజేతలకు ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులును కలిసిన గౌతమ్‌కుమార్



టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులును సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులును జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ గౌతమ్‌కు మార్ కలిసారు. జిల్లా కేంద్రం అనంతపురంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని షాలువాకప్పి సన్మానించి పుష్పగు చ్ఛాన్ని అందించి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో జనసేన పార్టీకు సంబంధించిన పలు విషయాలను పయ్యావుల శ్రీనివాసులుతో చర్చించారు.

# జై కిసాన్ ఫౌండేషన్ ఛైర్మెన్ నాగమల్లి ఓబులేష్‌కు ఘన సన్మానం

-స్వామి వివేకానందుని గురించి చేసిన ప్రసంగానికి అభినందనలు

-ఆర్ట్స్ కళాశాలలో యువజనోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త



నాగమల్లి ఓబులేష్‌ను సన్మానిస్తున్న అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల అధికారులు

జై కిసాన్ ఫౌండేషన్ ఛైర్మెన్ నాగమల్లి ఓబులేష్ ఘన సన్మానం అందుకున్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం స్వామి వివేకానందుని జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్, ఆన్‌సెట్ విభాగాలు ఘనంగా నిర్వహించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్‌ను నిర్వాహకులు షాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అంతకు ముందు జరిగిన సభా కార్యక్రమంలో నాగమల్లి ఓబులేష్ స్వామి వివేకానందుని గురించి చేసిన సుదీర్ఘ ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. భారతీయ ఆధ్మాత్మికవేత్త అయిన స్వామి వివేకానందుడు భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేశారన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని బోధించిన మహనీయులు స్వామి వివేకానందుడని ఆయన ప్రసంగాలు యువతను ఉత్తేజపరిచాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణుప్రియ, ఆన్‌సెట్ సూపరింటెండెంట్ అన్వర్, అకాడమిక్ కో ఆర్డినేటర్ విష్ణు ప్రకాష్, అధ్యాపకులు నాగభూషణ, సూగప్ప, బాలాజీనాయక్, బృంద, నాగార్జున, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 09-01-2026 PM 10:37 Page 1



## తన వ్యవసాయక్షేత్రం నుంచి కందిని మార్కెట్‌కు తరలించిన ఎమ్మెల్యే

**రామగిరి, జనవరి 9 ప్రభాతవార్త**


కంది పంటను తూకం వేయిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఎమ్మెల్యే సునీత రామగిరి మండలం వెంకటాపురంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. అక్కడ కందిపంటను కోసి మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉంచగా పూజలు నిర్వహించి మార్కెట్ కు తరలించారు. కందిపంటలో ఈసారి ఆశించిన మేర దిగుబడులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల్ని రైతులు వినియోగించుకొని వారు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు పొందాలని సూచించారు.

## గ్యాంబ్లింగ్, మట్కా చట్టప్రకారం నేరం

**రామగిరి, జనవరి 9 ప్రభాతవార్త**


ఆటోద్వారా ప్రచారం చేయిస్తున్న ఎస్ఐ

సుపీరియర్ ఆఫీసర్స్ ఆదేశాల మేరకు, సంక్రాంతి పండుగ సందర్భంగా రామగిరి పి.ఎస్ పరిధిలో గ్రామాలలో కోడిపందాలు, గ్యాంబ్లింగ్, మట్కా చట్ట ప్రకారం నేరమని, నూతన చట్టాల ప్రకారం జైలు శిక్ష, జరిమానా ఉంటాయని ప్రజలకు తెలియజేస్తూ ఆటో మైక్ ద్వారా విస్తృత ప్రచారం చేయించారు. అలాగే, ఎక్కడైనా ఇటువంటి అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసినట్లయితే వెంటనే ఎస్ఐకి సమాచారం ఇవ్వాలని ప్రజలను సూచించారు.

## బిసి హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం..

**మడకశిర టౌన్ జనవరి 9 ప్రభాతవార్త**



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ శాఖ అధికారి గంగాధర్

పట్టణంలోని బిసి బాలికల హాస్టల్లో పదో తరగతి విద్యార్థులు స్టడీ అవర్స్ పై విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించినట్లు వార్డెన్ సునీత తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ శాఖ అధికారి గంగాధర్ పాల్గొన్నారు. విద్యార్థులు యోగ, విద్య, మెనూ తదితర వాటిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బాగా చదివి విద్యార్థులు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని కోరారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు యోగా స్టడీ అవర్స్ నిర్వహిస్తూ ప్రత్యేక శ్రద్ధ కనిపించి హాస్టల్ పై పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల, తల్లిదండ్రులు హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు

## జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు రామాపురం విద్యార్థులు

**బత్తలపల్లి, జనవరి 9 ప్రభాతవార్త**


విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

జాతీయ స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు రామాపురం విద్యార్థులు ఏంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ నాయుడు తెలిపారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీనారాయణలు విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో రామాపురం లో జరిగిన పదవ జూనియర్స్ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు శీ. ఇబ్రహీం, శీ. జస్విత‌లు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 29 నుండి ఫిబ్రవరి 2 వరకు తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడ్ ప్రాంతంలో జరిగే జాతీయస్థాయి జూనియర్స్ బాల్ బాడ్మింటన్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ జట్టు తరుపున పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓవర్ హెడ్ నిర్మాణం కోసం భూమిపూజ


భూమి పూజలో పాల్గొన్న మండల టీడీపీ నాయకులు

**పరిగి జనవరి 9(ప్రభాతవార్త):**

పరిగి మండలం కోడిగేనహళ్లి ఎస్ సి కాలనీ లో, మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు కాలనీ లో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతు ప్రభుత్వం రాబోవు వేసవి ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు త్రాగునీరు అందిచడమే లక్ష్యంగా భావించి కార్యక్రమాన్ని చేపట్టిందని, సుమారు 27లక్షల వ్యయంతో నిర్మించడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ప్రత్యుష, తెలుగుదేశం యువత జిల్లా ప్రధానకార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, పరిగి మండలం కన్వీనర్ శీవి గోవిండ్ రెడ్డి, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు, సర్పంచ్‌బాలాజీ, సోమప్ప, సంజీవరాయప్ప. అదేవిధంగా, పరిగి మండలం నాయకులు కార్యకర్తలు..బూత్ ఇంచార్జు స్టోర్ డీలర్లు. మరియు టీడీపీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## అసాంఘిక కార్యక్రమాలపై కఠిన చర్యలు తప్పవు బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వలీ భాష

**అమరాపురం జనవరి9 ప్రభాతవార్త**


నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై దృశ్యం

అమరాపురం ఎస్సైగా ఎన్ పీ కుంట నుండి బదిలీపై వచ్చిన ఎస్.కె వలీభాష శుక్రవారం అమరాపురం పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా మండలంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను ప్రజల వద్దకు తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మట్కా గ్యాంబ్లింగ్, గంజాయి మరియు పాఠశాల, కళాశాలల వద్ద బాలికలకు భద్రత కల్పించడంతోపాటు ఈ చీటింగ్ వంటి అసాంఘిక కరకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు తమ సమస్యలపై నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయొచ్చని ఆయన తెలియజేశారు. బాధితులకు న్యాయం చేయడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ముఖ్యంగా 24 గంటలు ప్రజల కోసం అందుబాటులో ఉండి పోలీస్ సేవలను అందిస్తామన్నారు. గ్రామస్థాయిలో ఉండే అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు తమకు సమాచారం అందిస్తే నిర్మూలనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామాంజనేయులు సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలిడీఎస్పీ హేమంత్ కుమార్

**ధర్మవరంటౌన్, జనవరి 9 ప్రభాతవార్త**


డీఎస్పీ హేమంత్ కుమార్ (ఫైల్ ఫోటో)

సంక్రాంతి పండుగను పరస్కరించుకుని పట్టణాలు, గ్రామాల్లో ఎక్కడైనా కోడిపందెలు, టెంకాయ ఆటలు తదితర జూదాలు నిర్వహించిన, ప్రోత్సహించిన అటువంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలో పోలీసుశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా ఆటోల ద్వారా మైకు ప్రచారం నిర్వహిస్తూ రాబోవు సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందెలు, టెంకాయ ఆటలు, తదితర జూదాల వల్ల కలిగే దుష్ పరిణామాలపై అవగాహన చేపట్టడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా జరుగుతున్నట్టు తెలిస్తే వారిపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు సంక్రాంతి పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వజ్రకరూరు జనవరి 9 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండల వ్యాప్తంగా నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగునున్నట్లు మండల అసిస్టెంట్ ఇంజనీర్ షేక్షావలి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యానం 2గంటల వరకు 33రేజు ఉరవకొండ ఫీడర్ నందు మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ, గృహ, వ్యాపార వినియోగదారులు సహకరించ వలసినదిగా అయన కోరారు. మరమ్మత్తుల అనంతరం యధావిధిగా విద్యుత్ ను సరఫరా చేయునట్లు ఆయన తెలిపారు.

## శ్రీహనుమంత నాథ స్వామీజీ అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నిక

**మడకశిర జనవరి 09 ప్రభాతవార్త:**


హనుమంతనాథ స్వామిజీని సన్మానించిన దృశ్యం

కర్ణాటక రాష్ట్రం మధుగిరి తాలూకా హోస కెరా సమీపంలోని శ్రీ లక్ష్మీదేవి దేవస్థానం ఆవరణంలో మధుగిరి నియోజకవర్గ కుంచ శ్రీ గిరి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ హనుమంతనాథ స్వామీజీ అధ్యక్షతన కుంచటిగ వక్కలిగ సంఘం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. అలాగే నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మధుగిరి, సిరా సంఘం అధ్యక్షులు, మడకశిర నుండి నరసేగౌడ్, రాజశేఖర్ మరియు కుంచటిగ వక్కలిగ సంఘం కుల బాంధవులు హాజరై కుంచిటిగ వక్కలిగల సమస్యలు పైన స్వామిజీ సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మధుగిరి నియోజకవర్గంలోని కుంచిటిగా ఒక్కలిగ కులస్తులు అధిక సంఖ్యలో హాజరైనారు.

## 450 వక్కచెట్లు కాలి బూడిద

- గుర్తు తెలియని వ్యక్తులు వక్కతోటకు నిప్పంటించారు
- వక్క తోట కాలుతుంటే నీళ్లు వేస్తామంటే పైపులను రెండు రోజుల క్రితం దొంగిలించారు - లబోదిబోమన్న రైతన్న

**అగళి, జనవరి 9 ప్రభాతవార్త**



వక్క చెట్లు కాలిన తోటలో రైతు రవి

మండల కేంద్రానికి సమీపంలో పాత సంతమార్కెట్ వద్ద కన్న బిడ్డలా పెంచి పోషించిన 450 వక్కచెట్లు కాలి బూడిద అయ్యాయి. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు, లేదా బీడి కాల్చి అగ్గిపుల్ల వేయడం మూలంగానో మొత్తానికి అగ్గిరాసుకుని గంటలోనే 450 వక్కచెట్లు బుగ్గిపాలు అయ్యాయి. నాలుగైదు ఏళ్ల నుంచి నీరు, ఎరువులు పెట్టి కన్న బిడ్డల్లా వక్క చెట్లను పెంచానని, తీరా దిగుబడి వచ్చే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆ వక్క చెట్లకు నిప్పు అంటించడంతో ఒక్కసారిగా కాలిపోయాయి. వక్క చెట్లకు నీళ్ల తోలటానికి బోరు ఉన్నా అందులోని నీటిని తీసుకోవడానికి నీళ్ల లేని పరిస్థితి. రెండు మూడు రోజుల క్రితం ఆబోరుకున్న కేబుల్ వైరునుసైతం దొంగలు దొంగిలించారు. కళ్లముందే వక్కచెట్లు కాలుతుంటే ఏమీ చేయలని నిస్సహాయ స్థితిలో రైతురవి ఉండిపోయారు. నీళ్లను బోరు నుంచి తీసుకోవడానికి కేబుల్ వైరును దోచారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. 450వక్క చెట్లకు గాను దాదాపు 8 లక్షలు విలువ అవుతుంది. ఉన్నఫలంగా పచ్చని చెట్లు కాలి బూడిద అయ్యాయని రైతు కన్నీటి పర్యంతమయ్యాయి. కావున నష్టపోయిన రైతు రవిని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సెపక్‌తక్రా జాతీయస్థాయి పోటీల్లో మెరిసిన విద్యార్థిని నీలిమ

-అభినందించిన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరాయుడు


విద్యార్థిని నీలిమ


విద్యార్థిని నీలిమను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ హనుమంతరాయుడు

**ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వఆదర్శ పాఠశా లలో 9వ తరగతి చదువుతున్న నీలిమ జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీల్లో మెరిసింది. ఈనెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోని పగ్వారాలోగల లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో జరిగిన 29వ జూనియర్ నేషనల్ సెపక్‌తక్రా ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహించిన నీలిమ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జట్టును తృతీయస్థానంలో నిలిపిందని పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరాయుడు తెలిపారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్, సిబ్బంది నీలిమను అభినందించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఈ-పంట నమోదును పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయండి

**-ఉరవకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ**

**-చిన్నముష్టూరు, బూదగవి, చీకలగుర్కిలో ఈ-పంట నమోదు తనిఖీ**

**ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త**


సిబ్బందికి సూచనలిస్తున్న ఏడీఏ ఎస్.సత్యనారాయణ

ఈ-పంట నమోదును పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఉరవకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ రైతు సేవా కేంద్రాల సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆయన డివిజన్‌లోని ఉరవకొండ మండలం చిన్నముష్టూరు, బూదగవి, విడపనకల్లు మండలం చీకలగుర్కి గ్రామాల్లో ఈ-పంట నమోదును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ ఎస్.సత్యనారాయణ విలేఖరులతో మాట్లాడుతూ వ్యవసాయశాఖ ఉరవకొండ సబ్ డివిజన్‌లో రబీ పంట కాలంలో 2,33,688 ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగు చేశారన్నారు. రైతు సేవా కేంద్రాల సిబ్బంది ఇప్పటివరకు 8,951 ఎకరాల్లో ఈ-పంట నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ-పంట యాప్ నవీకరణద్వారా రైతు ఆన్‌లైన్‌ద్వారా పంటనమోదు వివరాల పరిశీలనతో పాటు పిర్యాదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. రైతులకు పంట వివరాలు నమోదుముందు, నమోదురోజు, నమోదు తరువాత ధ్రువీకరణతో సమాచారం రైతుమొబైల్‌నంబర్‌కు ఎస్ఎంఎస్‌ద్వారా పంపడం జరుగుతుందన్నారు. పంటసాగుచిత్రాలను ఏఐ ద్వారా విశ్లేషించడం జరుగుతుందన్నారు. ఈ విషయాలను ఆర్ఎస్‌కేల సిబ్బంది రైతులకు వివరించి రైతుల సమక్షంలో ఈ-పంట నమోదును వేగవంతంగా పూర్తి చేయాలని ఏడీఏ సూచించారు.

## ప్రశ్నించే గొంతులను అణిచివేత సరికాదు

### రెడ్ బుక్ రాజ్యాంగం దగ్ధం చేసిన విద్యార్థి సంఘాలు

**పుట్టపర్తి టౌన్, జనవరి 9, ప్రభాతవార్త**


నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణిచివేత ధోరణి సరికాదని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గుండాల సంతోష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర లు పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి పట్టణంలో గల గణేష్ కూడలిలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు చేతులకు బేడీలు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్‌బుక్‌రాజ్యాంగంపేరుతో ప్రజాస్వామ్య హక్కులను హరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మంటల్లో దగ్ధంచేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థి, యువజన నాయకులపై నమోదుచేసిన అక్రమకేసులు, రౌడీషీట్లను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను సీఎంచంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అణిచివేయాలనే దురుద్దేశంతో ఉద్యమకారులపై తప్పుడు కేసులు నమోదు చేయడం పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమని నాయకులు విమర్శించారు. ప్రజా సమస్యల కోసం పోరాడే విద్యార్థి, యువజన నాయకులపై నమోదు చేసిన అన్ని అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

-టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి చేతుల మీదుగా రైతులకు రీ సర్వే పాసుబుక్కులు పంపిణీ

-పాలసముద్రం గ్రామసభకు హాజరైన ఆర్డీఒ ఆనంద్, తహశీల్దార్ మారుతి

**గోరంట్ల, జనవరి 9 ప్రభాతవార్త**


సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్


ఆర్డీఒ చేతుల మీదుగా పాసుబుక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక వేదికగా గ్రామ సభలు ఉపయోగపడుతున్నాయని, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాల కృష్ణచౌదరి అభిప్రాయ పడ్డారు. మండల వ్యాప్తంగా ఈ ఏడాది నిర్వహించిన భూ రీ సర్వే ద్వారా రైతులకు నూతనంగా మంజూ రైన పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని పాలసముద్రం రెవిన్యూ గ్రామ పరిధిలో శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర బిసిసంక్షేమ, చేనేతజౌళి శాఖా మంత్రి ఎస్.సవితమ్మ ఆదేశాలమేరకు మండలంలోని పాలసముద్రం పంచాయతీలో రాగిమేకలపల్లి, ఒబులాపురం గ్రామాల్లో రీసర్వేకు సంబంధించిన నూతన పాసుపుస్తకాలను గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభ ద్వారా ఆర్డీఓ ఆనంద్‌కుమార్, తహశీల్దార్ మారుతి, రెవిన్యూ అధికారుల సమక్షంలో రైతులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి, రాష్ట్ర డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, గోరంట్ల సర్పంచు సరోజ నాగేనాయక్, బిజెపి మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, సుబ్బారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బెల్లాలచెరువు చంద్ర, క్లస్టర్ ఇన్‌చార్జ్ నరేష్‌యాదవ్, ఉమాశంకర్, హరీష్‌రెడ్డి, మనోహర్, అంజినేయులు, యూనిట్ ఇన్‌చార్జ్ మూర్తి, క్లస్టర్ ఇన్‌చార్జ్ రోహిత్, గంగంపల్లి సుబహన్, నవీన్, ప్రతాప్‌నాయుడు, శ్రీశైలం శీన, పార్టీ శ్రేణులు, కుటమి నాయకులు, స్థానిక ప్రజలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధర్మవరం లెన్స్‌కార్ట్‌కు లేబర్ అనుమతి వద్దు

**ధర్మవరంటౌన్, జనవరి 9 ప్రభాతవార్త**

ధర్మవరంలో లెన్స్ కార్ట్ కు లేబర్ అనుమతి వద్దని ధర్మవరం ఆప్టికల్ షాపుల యజమానులు శుక్రవారం లేబర్ ఆఫీసర్ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పట్టణంలో లెన్స్ కార్ట్ అనే కార్పొరేట్ ఆప్టికల్ చైన్ కు లేబర్ అనుమతి మంజూరు చేయకూడదన్నారు. ధర్మవరంలో 200 కుటుంబాలు ప్రత్యక్షంగా, 1500 2వేల మంది పరోక్షంగా ఆప్టికల్ వ్యాపారులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామన్నారు. కార్పొరేట్ సంస్థ వస్తే స్థానికంగా ఆప్టికల్ షాపుల నిర్వాహకుల షాప్ లు మూతపడే ప్రమాదం ఉందన్నారు.


లేబర్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ధర్మవరం ఆప్టికల్ షాపుల యజమానులు

## గుత్తి మున్సిపాలిటీలో వరుస చోరీలు

### -స్వీట్లను సైతం వదలని చోరులు

**గుత్తి, జనవరి 9 ప్రభాతవార్త**


ట్రాక్టర్లలో బ్యాటరీలు చోరీ అయిన దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి పట్టణంతో పాటు, ఆర్ఎస్‌లో శుక్రవారం తెల్లవారుజామున వరుసగా పలు చోరీలు జరిగాయి. దొంగలు వాహనాలకున్న బ్యాటరీలతోపాటు, ఆఖరికి స్వీట్లను సైతం చోరీ చేయడం విశేషం. వివరాలు ఇలాఉన్నాయి. మున్సిపల్ కార్యాలయం వద్ద నిలిపి ఉంచిన మూడు చెత్త ట్రాక్టర్లు, రెండు కంపాక్టర్లుకు చెందిన ఐదు బ్యాటరీలను గుర్తుతెలియని ఆగంతకులు అపహరించారు. అదేవిధంగా గుత్తి ఆర్ఎస్ చంద్రప్రియనగర్‌లో కేజీఎన్ సప్లయర్స్‌కు చెందిన అబ్దుల్‌గనికి సంబంధించి రెండు ఆటోల్లోని బ్యాటరీలను, దుకాణంలో కొంత సామాగ్రిని అపహరించారు. అదేవిధంగా శ్రీరాములు అనే వ్యక్తికి చెందిన రెండు టాంకర్లకు సంబంధించి బ్యాటరీలను అపహరించారు. దీంతో పాటు స్థానిక కుంటకట్ట వీధిలో నివాసం ఉండే సుబ్బయ్య అనే వ్యక్తికి చెందిన స్వీట్ బండీలో వున్న వేలాది రూపాయలు విలువచేసే తినుబండారాలను చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

### -పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్

**గుంతకల్లు, జనవరి 9 ప్రభాతవార్త**


సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వీరేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా రంగంలోని సమస్యలపై 52 ఏళ్లుగా పీడీఎస్‌యూ రాజీలేని పోరాటాలు చేస్తోందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పాలని చూస్తోందన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థల యాజమాన్యం రాష్ట్రంలో మంత్రులుగా చలామణి అవుతూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 50 మంది విద్యార్థులు పీడీఎస్‌యూలో చేరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్, ఐఎఫ్‌టియు పట్టణ కార్యదర్శి రామదాసు, నాయకులు బాషా, వినోద్, ఖలీల్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.425.20 కోట్లతో పెనుకొండలో ఇస్కాన్ ఆధ్యాత్మిక సాంస్కృతిక కేంద్రం

**60ఎకరాల్లో నిర్మాణం 4,035 మందికి ఉపాధి అవకాశాలు**

**నిర్మాణానికి కృషిచేసిన మంత్రి సవితమ్మకు పట్టణ ప్రజల తరపున కృతజ్ఞతలు**

**పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు**

**పెనుకొండ జనవరి 9 (ప్రభాతవార్త)**


పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు

పెనుకొండ పట్టణానికి ప్రతిష్టాత్మకమైన ఇస్కాన్ ఆధ్యాత్మిక సాంస్కృతిక బేస్ క్యాంప్ ఏర్పాటు కానుంది. రూ.425.20 కోట్ల వ్యయంతో 60 ఎకరాల విస్తీర్ణంలో ఈఆధ్యాత్మిక కేంద్రం నిర్మాణానికి కృషి చేసిన బిసి సంక్షేమ ఈడబ్ల్యూఎస్ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మకి పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు పట్టణ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఏర్పాటుతో1,035 మందికి ప్రత్యక్షంగాను, సుమారు 3,000 మందికి పరోక్షంగా మొత్తం 4,035 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు తెలిపారు. ఈకేంద్రం ద్వారా పెనుకొండ పట్టణం ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందనుందన్నారు. పెనుకొండలోని ప్రఖ్యాత గణగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఉన్న కొండప్రాంతంలో ఈ ఇస్కాన్ ఆధ్యాత్మిక సాంస్కృతిక బేస్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈప్రాజెక్టుకు సంబంధించి రెండు రోజుల క్రితం జరిగిన రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహం బోర్డు ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదానికి మంత్రి సవితమ్మ కృషి చేసారు. అలాగే అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించేలా కీలకపాత్ర పోషించిన రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇస్కాన్ ఆధ్యాత్మిక సాంస్కృతిక బేస్ క్యాంప్ ఏర్పాటుతో దేశ, విదేశాల నుంచి భక్తులు పెనుకొండకు రానున్నారని, దాంతో ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుందని శ్రీరాములు తెలిపారు. పెనుకొండకు ఇంతటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ప్రాజెక్టు సాధనకు కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

**న్యాయ వ్యవస్థ విద్యార్థులు పై అవగాహన కలిగి ఉండాలి జిల్లా జడ్జ్ ముజీద్ పసపాల సయ్యద్**

**కొత్తచెరువు జనవరి 9 ప్రభాతవార్త.**


డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా జడ్జ్ ముజీబ్ పస పాల సయ్యద్

ప్రభుత్వం డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయడమే లక్ష్యం అని జిల్లా జడ్జ్ ముజీబ్ పసపాల సయ్యద్ అన్నారు శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలో శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మండల స్థాయి న్యాయ సాధికార సంస్థ ,న్యాయ విజ్ఞాన సదస్సును న్యాయవాదుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ మత్తు పానీయాలు తదితర అంశాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జ్ ముజీద్ పసపాల సయ్యద్ , సీఐ జీఎం శంకర్, కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్లత, న్యాయవాదులు అత్త ఉర్ రహమాన్ , కృష్ణమూర్తి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అంశాల పైన ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలన్నారు విద్యార్థులకు న్యాయ వ్యవస్థలోని వివిధ చట్టాలు పై అవగాహన కల్పించారు అలాగే విద్యార్థుల యవ్వన వయసులో విలువైన సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి అలా కాకుండా డ్రగ్స్ గ్యాంబ్లింగ్ గుట్కా పాన్ మద్యం తదితర వ్యసనాలకు లోను కావడం వల్ల వారి జీవితం చిన్న వయసులోనే అంధకారమవుతుందని తెలియజేశారు కాబట్టి విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యం ఏర్పరచుకొని వాటికోసం నిరంతర శ్రమించాలన్నారు.

09ATP27_09ATP27.qxd 09-01-2026 PM 10:38 Page 1



# మాతృ మరణాల నివారణే లక్ష్యం

## - గర్భిణీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు

మడకశిర టౌన్ జనవరి 9 ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ మంజువాణి

మాతృ మరణాలను తగ్గించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖిప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ఖి కార్యక్రమం శుక్రవారం నీలకంఠాపురం గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి పెనుగొండ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మంజువాణి విచ్చేసి వైద్య సేవలను పర్యవేక్షించారు. 45 మంది గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. డిప్యూటీ డిఎంహెచ్వో మంజువాణి మాట్లాడుతూ:ప్రతి నెల 9వ తేదీన నిర్వహించే ఈ సదవకాశాన్ని గర్భిణీలు వినియోగించుకోవాలని కోరారు. ప్రసవ సమయంలో ఎదురయ్యే ముప్పులను ముందుగానే గుర్తించి, సురక్షిత ప్రసవం జరిగేలా చూడటమే ఈ పథకం ఉద్దేశమని వివరించారు. పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ స్త్రీలందరికీ ఆరోగ్య కేంద్రం వద్దే ఉచిత భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ భార్గవి, ఎం.ఎల్.హెచ్.పిలు ఏ.ఎన్.ఎంలు ఆశా వర్కర్లు మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ డైరీలు క్యాలెండర్లు ఆవిష్కరించిన నాయకులు, ఉపాధ్యాయులు



ఏపీటీఎఫ్ క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు దృశ్యం

అమరాపురం జనవరి 9 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం నందు ఏపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం డైరీలను మరియు క్యాలెండర్లను అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణమునందు ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు నిద్రగట్ట హనుమంతరాయప్ప మరియు ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకుల సమక్షంలో శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నరసింహామూర్తి, నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజు, సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్ తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సంఘం కార్యదర్శి హేమావతి అశోక్, ఏపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు గోవిందప్ప, సిటీ తిప్పేస్వామి, డి లింగప్ప, తిప్పేస్వామి, సేవానాయక్, ఈశ్వరప్ప తదితరులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం ఎల్లవేళలా పోరాటాలు చేస్తున్న ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం తరఫున క్యాలెండర్లను ఆవిష్కరించడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా జరిగిన ప్రజా సంకల్ప యాత్ర వేడుకలు.

ధర్మవరంటౌన్ జనవరి 9 ప్రభాతవార్త



కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై యస్.జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర 9వ తేదీ శుక్రవారం రోజుకు ఏడుసంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పట్టణంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యస్ సియస్ టి సెల్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతు త్వరలో ప్రారంభిస్తున్న ప్రజాసంకల్పయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని, 2029లొ ధర్మవరం నియోజకవర్గానికి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి యంయల్ ఎ గా గెలిపించుకొంటామనీ,ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రిగా వై యస్.జగన్మోహన్ రెడ్డి ని చేసుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ రమేష్, యం చౌడప్ప,కునుతూరు గోపాల్,సుభాన్ బాషా, లింగారెడ్డి,నామాల రామాంజినేయులు,గరుడంపల్లి కిష్టయ్య,నాయక్,వెంకటేష్,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలుచేయాలి

ధర్మవరంటౌన్, జనవరి 9 ప్రభాతవార్త



చేనేత క్యాలెండర్లను విడుదల చేస్తున్న సీపీఐ, చేనేత సంఘాలనాయకులు

చేనేతలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్, చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింకాచలపతి పేర్కొన్నారు. పట్టణంలోని కదిరిగేటు వద్దగల చేనేత విగ్రహం వద్ద చేనేత కార్మికసంఘం జిల్లాకార్యదర్శి వెంకటనారాయణ ఆధ్వర్యంలో నూతన చేనేత క్యాలెండర్లను వారు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్న ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం ఏమిటని ప్రశ్నించారు. హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్నారే తప్పా మేలు జరిగిందేమి లేదన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. గత ఏడాది ఆగస్టు 7న చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు నేతన్న నేస్తం భరోసా రూ.25వేలు, 200 యూనిట్లు సబ్సిడీ కరెంటు, ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగుమదు. చేనేత కార్మికసంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, సీపీఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు శ్రీదర్, శివ, చెన్నంపల్లిశ్రీనివాసులు, రాజా, కొండ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

రామగిరి, జనవరి 9 ప్రభాతవార్త



డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

మండలంలోని పేరూరులోగల దీక్షిత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలతో పాటు గంతిమర్రి పాఠశాలలోఓ సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా చిన్నారులతో వివిధ పోటీలు నిర్వహించి గాలిపటాలు ఎగురవేయడం, సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహించారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత గురించి పాఠశాలలకు ముఖ్య అతిథులుగా హాజరైన టిడిపి నాయకులు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ రైతుల పండుగ అని అన్నారు. ఈ పండుగ అంటే పిల్లలకు ఎంతో ఆనందంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెకంటేశ్వర ప్రకాష్, టిడిపి సీనియర్‌నాయులు రామ్మూర్తినాయుడు, నాయకులు పరందామయా దవ్, సుధాకర్, మాదాపురం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళను కాపాడుకుందాం

బత్తలపల్లి, జనవరి 9 ప్రభాతవార్త



విద్యార్థినికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

మానవుని దేహంలో అన్నిటికంటే కళ్ళు చాలా సున్నితమైనవని, వాటిని రక్షించుకోవడం ప్రథమ కర్తవమని ప్రభుత్వ వైద్యాధికారి అరుణ్ కుమార్, ఆప్తాలమిక్ ఆఫీసర్ డాక్టర్ ఉరుకుందప్ప పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ సూచనల మేరకు విద్యార్థినులకు ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప వైద్య సిబ్బంది,పాఠశాల సిబ్బంది సహకారము తో విద్యార్థులందరికీ ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 33 మంది విద్యార్థినులకు దృష్టి లోపమున్నట్లు గుర్తించి ప్రభుత్వ ఆదేశాల మేరకు వీరందరికీ త్వరలో కంటి అద్దాలు పంపిణీచేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకుకంటి సమస్యలు రాకుండానివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు,తీసుకోవాల్సిన పోషకాహారం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.కంటికి జబ్బులు సోకగానే వైద్యున్ని సంప్రదించి సురక్షితమైన కంటిని కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప,అనిల్ కుమార్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్,హెల్త్ సూపర్వైజర్ అశ్వర్థ నారాయణ,స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జయంతి,ఆరోగ్య కార్యకర్తలు మారుతి, డేవిడ్,ఆశా కార్యకర్త సునీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు వైద్య చికిత్సలు

బెలుగుప్ప, జనవరి 9 ప్రభాతవార్త

బెలుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన పథకం భాగంగా శుక్రవారం డా.ప్రియాంక ఆధ్వర్యంలో ప్రతినెల హైరిస్క్ గర్భవతులను గుర్తించి, గర్భిణీ స్త్రీలను పరీక్షించి వారికి రక్త శాతం, బిపి పరీక్షలు చేయడం, గర్భిణీ స్త్రీలకు, అంగన్వాడి కేంద్రంలో ఇచ్చు పౌష్టికాహారం, మంచి ఆకుకూరలు తీసుకోవాలని ఆరోగ్య సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు పాటిల్ చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు పాటిల్ కొండారెడ్డి 100 మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనము ప్రతినెల ఏర్పాటు చేస్తున్నారు.

# జెడ్‌పిహెచ్ఎస్ కాలవపల్లిలో సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వేడుక

బెలుగుప్ప, జనవరి 9 ప్రభాతవార్త



అవార్డు అందుకుంటున్న దృశ్యం

మండల పరిధిలోని కాలువ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న అరుణభాయికి దక్షిణ భారత సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆమెను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగంలో ఆమె అందించిన సేవలు, విద్యార్థుల అభివృద్ధికి చేసిన కృషి, క్రమశిక్షణతో కూడిన బోధనా విధానం ప్రశంసనీయమని పలువురు వక్తలు కొనియాడారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆచరణలో పెట్టుతూ సమానత్వం, సేవాభావంతో విద్యను అందిస్తున్న ఆమె సేవలు పాఠశాలకు మాత్రమే కాకుండా సమాజానికి గర్వకారణంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.ఉషారాణి, ఉపాధ్యాయ బృందం ఆమెకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# బొమ్మాసన పల్లిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

అగళి, జనవరి 9 ప్రభాతవార్త



పాఠశాల ముందు చిన్నారులు ముగ్గులు వేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బేసిక్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాఠశాల ముందు ముగ్గులను వేశారు. ఈ సంక్రాంతి సంబరాలను ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు వెళ్లి పరిశీలించారు. ఇలాంటి సంక్రాంతి వేడుకల్లో ముగ్గులు వేయడం, భోగిరోజు పాత వస్తువులతో మంటలు వేయడం, చిన్నారులపై రేగిపళ్లు పోయడం, బొమ్మల ఆటలు ఆడటం, పతంగులు ఎగురవేయడం, ఇలాంటి సంక్రాంతి వేడుకలుగా చేస్తారని, అవి మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం అన్నారు.

# ప్రైమరీ స్కూల్‌ను తనిఖీ చేసిన ఎంఈఓ

అగళి, జనవరి 9 ప్రభాతవార్త



తనిఖీ చేస్తున్న ఎంఈఓ

ఎంపిపి ప్రైమరీ మోడల్ స్కూల్‌ను ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. మిగిలి ఉన్న కోడి గుడ్లను పిల్లలకు పంచారు. సంక్రాంతి సెలవుల్లో చిన్నారులు బావులు, కుంటలు, చెరువుల వద్దకు వెళ్లరాదని తెలిపారు. ఇళ్ల వద్ద ఉండి ఉపాధ్యాయులు ఇచ్చిన హోం వర్క్‌ను పూర్తి చేయాలని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల సహకారంతో కరిబసవస్వామి విగ్రహం చుట్టూ గ్రిల్ ఏర్పాటు

## -గురువు తిరుపతయ్యను సన్మానించిన 1999-2000 బ్యాచ్ విద్యార్థులు

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త



స్థలదాత కరిబసవస్వామి విగ్రహంవద్ద పాఠశాల హెచ్‌ఎం, పూర్వ విద్యార్థులు

పట్టణంలోని ఎస్.కె. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోగల స్థల దాత గవిమఠ సంస్థానం పూర్వ పీఠాధిపతి కరిబసవస్వామి విగ్రహం చుట్టూ గ్రిల్‌ను పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 40వేల రూపాయలు విరాళాన్ని గ్రిల్ ఏర్పాటుకు అందించారన్నారు. చదువుకున్న పాఠశాలలో సౌకర్యాల మెరుగునకు పూర్వ విద్యార్థులు అందిస్తున్న చేయూతపై హెచ్‌ఎం వారిని అభినందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గురువు తిరుపతయ్యను ఘనంగా సన్మానించారు.

# ఏడాది వయసుగల బాలుడికి అరుదైన 'బి నెగిటివ్' రక్తదానం

## -రక్తదాత, ఆపద్బాంధవ ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపిన బాలుడి కుటుంబం

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త



రక్తదానం చేస్తున్న దాత నల్లపరెడ్డి

నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామానికి చెందిన మమత, వన్నూరుస్వామి దంపతుల ఏడాది వయసుగల బాలుడు ఆనంద్‌కుమార్‌కు తన అరుదైన 'బి నెగిటివ్' రక్తాన్ని అనంతపురానికి చెందిన నల్లపరెడ్డి అనే వ్యక్తి దానం చేశారని ఆపద్బాంధవ ట్రస్టు వ్యవస్థాపకులు వేల్పుల మురళి శుక్రవారం తెలిపారు. ఆనంద్‌కుమార్‌ను ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఉరవకొండలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చగా వైద్యులు పరీక్షించి అతనికి బి.నెగిటివ్ రక్తాన్ని వెంటనే దాత నుండి తాజాగా సేకరించి ఎక్కించాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. రక్తదాత కోసం ఎంత ప్రయత్నించినను ఫలితం లేకపోవడంతో బాలుడి కుటుంబం ఆపద్బాంధవ ట్రస్టును సంప్రదించగా అరుదైన బి నెగిటివ్ రక్తం కల్గిన అనంతపురానికి చెందిన నల్లప్పరెడ్డికు సమాచారం అందించారు. ఆయన వెంటనే అనంతపురం రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రానికి వెళ్లి రక్తదానం చేశారు. బాలుడి తల్లిదండ్రులు దాత నల్లపరెడ్డి, ఆపద్బాంధవ ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వారికి భరోసా సీఎంఆర్ఎఫ్ సాయం

## -చెక్కుల పంపిణీలో టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త



చెక్కులు అందుకున్న వారితో టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ సాయం ఆదుకొంటోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు అన్నారు. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో నియోజకవర్గంలోని 32 మంది లబ్దిదారులకు మంజూరైన 18,61,095 రూపాయల సీఎంఆర్ఎఫ్ సాయం చెక్కులను శుక్రవారం ఆయన జిల్లా కేంద్రం అనంతపురంలోని తన నివాసంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ కుటుంబంలో ఏఒక్కరు అనారోగ్యంతో బాధపడినా ఆ ప్రభావం మొత్తం కుటుంబంపై పడుతుందన్నారు. అలాంటి కష్టకాలంలో ప్రభుత్వం అందిస్తున్న సాయం ఆయా కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందన్నారు. పెద్ద కొడుకులా అండగా ఉంటామని చెప్పామని ఆ మాటకు కట్టుబడి ప్రజల కష్టసుఖాల్లో తాము భాగస్వాములమవుతున్నామన్నారు. కాగా ఉరవకొండ మండలానికి చెందిన 12 మంది, విడపనకల్లు మండలానికి చెందిన ఇద్దరు, బెలుగుప్ప, కూడేరు, వజ్రకరూరు మండలాలకు చెందిన ఆరుగురు చొప్పున చెక్కులందుకున్న వారిలో ఉన్నారు.

# వలసలో వక్కతమలపాకు తోటలపై రైతులకు అవగాహన సదస్సు

## వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన రైతులకు విజ్ఞాన యాత్రలు

అమరాపురం జనవరి 9 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి దృశ్యం

మండలంలోని వలస గ్రామంలో వ్యవసాయ సంచాలకులు కృష్ణ మీనన్ ఆధ్వర్యంలో పెనుకొండ డివిజన్ మరియు మడకశిర డివిజన్లకు సంబంధించిన రైతు సోదరులకు వక్క తోటలు, తమలపాకు పంటలపై విజ్ఞాన యాత్రల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరాపురం వ్యవసాయ అధికారి మంజునాథ్ సమక్షంలో వలస గ్రామంలోని ఆదర్శ రైతు శివరుద్రప్ప పొలం నందు విజ్ఞాన యాత్రకు విచ్చేసిన రైతులకు వక్కపంట, తమలపాకు అలాగే మిరియాలు పంటలపై వాటి సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివరుద్రప్ప ఈ పంటల సాగుపై తీసుకున్న విధి విధానాలను పంటల సాగు ద్వారా వచ్చే దిగుబడి ఆర్థిక లబ్ధి గురించి వివరించారు. అలాగే మడకశిర సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ మీనన్ మాట్లాడుతూ వక్క పంటలో వచ్చే లోటుపాట్లను అలాగే ఏ విధంగా సేంద్రియ వ్యవసాయం చేయాలి అనేవిషయాలను రైతులకు క్షుణ్ణంగాతెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర డివిజన్ సంబంధించిన వ్యవసాయ సిబ్బందితో పాటు రైతులు అలాగే పెనుకొండ డివిజన్ కు సంబంధించిన వ్యవసాయ సిబ్బందితో పాటు రైతులు, రైతు సేవ కేంద్రాల అధికారులు, ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ (ఏపీసిఎన్ఎఫ్) ఎఫ్ఎంటి లు దేవిరమ్మ మరియు ఎల్ టు శివకుమార్, సి ఆర్ పి లు మరియు ట్రైనీ ఐసిఆర్‌పి లు మరియు రైతులు పాల్గొన్నారు.

# 13చింత ఫలసాయం వేలం

అగళి, జనవరి 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆర్‌జి హల్లి పంచాయితీ పరిధిలోని చింత చెట్ల ఫలసాయాన్ని ఈనెల 13 మంగళవారం రోజు వేలం వేయనున్నట్లు కార్యదర్శి రాజు తెలిపారు. వేలం పాట సచివాలయం వద్ద నిర్వహిస్తామని, వేలం పాటలో పాల్గొనే వేలం దారులు 5వేలు దరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. వేలం పాట అయిన తర్వాత సగం డబ్బులను అప్పుడే చెల్లించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని వేలం పాట దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థులకు వేమన పద్యాల పఠన పోటీలు

## -గెలిచిన విద్యార్థులకు సర్టిఫికేట్లు, వేమన పద్యాల పుస్తకాలు అందజేత

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త



పోటీల్లో పాల్గొని సర్టిఫికేట్లు అందుకున్న విద్యార్థులు

పట్టణంలోని 14వ వార్డులోగల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఈనెల 19న జరుగనున్న వేమన జయంతిను పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూల బాషా ఆధ్వర్యంలో విద్యార్థులకు వేమన పద్యాల పఠన పోటీలు జరిగాయి. వేద పండితులు ఒ.కె.పద్మనాభస్వామి పర్యవేక్షణలో జరిగిన పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వేమన పద్యాలను చదివి వినిపించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికేట్లు, ట్రోఫీలు, వేమన పద్యాల పుస్తకాలను అందజేశారు.

# ఘనంగా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

గుత్తి, జనవరి 9 ప్రభాతవార్త



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

క్రీడాకారులు గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా, క్రీడా పోటీలలో పాల్గొనాలని అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి సూచించారు. స్థానిక రైల్వే ఇనిస్టిట్యూట్ గ్రౌండ్‌లో మంగళవారం గుత్తి ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన పోటీలను ప్రారంభిస్తూ, క్రీడాకారులు తమ నైపుణ్యతను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలను సద్వినియోగ పరుచు కోవా లని కోరారు. అనంతరం తొలి మ్యాచ్ బ్లాక్ పాంథర్, మరియు ఫైబర్ సిటీ జట్ల నడుమ నిర్వహించగా నాలుగు వికెట్ల తేడాతో ఫైబర్ సిటీ జట్టు విజయం సాధించింది. ఈ పోటీలు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో పిఈటి కాంచన, నిర్వాహకులు భువన్, శ్రీనివాసబాబు, కోచ్‌లు మహేశ్వర్, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యూ అధ్యక్ష, కార్యదర్శులుగా అఖిల్, వినోద్

గుంతకల్లు, జనవరి 9 ప్రభాతవార్త



అధ్యక్ష, కార్యదర్శులుగా ఎంపికైన అఖిల్, వినోద్

పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అఖిల్, వినోద్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మధు, సహాయ కార్యదర్శిగా భరత్, కోశాధికారిగా రోహిత్‌తో పాటు మరో 18 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ విద్యావ్యవస్థలోని సమస్యలపై ఉద్యమిస్తామని వారు పేర్కొన్నారు.

# తొండపాడు ఆలయంలో టెంకాయల విక్రయంకై బహిరంగ వేలం

## - రూ.10.35 లక్షల ఆదాయం

గుత్తి, జనవరి 9 ప్రభాతవార్త



టెంకాయల వేలం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన బొలికొండ శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం ఆలయ ప్రాంగణంలో టెంకాయలు విక్రయించుకునేందుకై బహిరంగ వేలం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టెంకాయల విక్రయంకై గత ఏడాది 3.05 లక్షలకు వేలం పోగా, ఈ ఏడాది ప్రొద్దుటూరుకు చెందిన పుల్లయ్య అనే వ్యక్తి 3.85 లక్షలకు వేలం దక్కించుకున్నాడు. అదేవిధంగా ఏడాది పాటు టెంకాయల విక్రయానికి గత ఏడాది 6.60 లక్షల ఆదాయం రాగా, ఈ ఏడాది తొండపాడు గ్రామానికి చెందిన ఉమాదేవి 6.50 లక్షలకు వేలం దక్కించుకుంది. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రాణి, ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారిశోభ, ఆలయం కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# బంగారుషాపుల ఓనర్ల అధ్యక్షులు శివకు...మిత్రుల ఆత్మీయ సత్కారం

గోరంట్ల, జనవరి 9 ప్రభాతవార్త



అధ్యక్షుడు శివను సన్మానిస్తున్న మిత్ర బృందం

గోరంట్ల మండల జ్యూవెలరీ షాపు ఓనర్ల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సుబ్రహ్మణ్యేశ్వర జ్యూవెలరీ యజమాని శివకుమార్‌ను 10వ తరగతి పూర్వ విద్యార్థులు అపూర్వంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివకుమార్‌ను తోటి విద్యార్థులు అజంతుల్లా, శ్రీనివాసగుప్తా, జర్నలిస్ట్ ఈశ్వర్, అగిశం మురళి, జీఎల్ నాగరాజు, నంజుండ, నూరు మహమ్మద్, డిపి రియాజ్, వేణుగోపాల్, ముద్దుకృష్ణ, మల్లికార్జున, శ్రీనివాస్‌సింగ్, ఉదయ్‌కుమార్. మల్లికార్జున, నరేంద్ర, నాగరాజు, విశ్వనాథ్, తదితర స్నేహ బృందం పట్టణంలోని శివకుమార్ జ్యూవెలరీ షాప్ వద్ద శాలువాలు, పూలమాలలతో సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# బర్త్‌డే కానుకగా గర్భవతులకు అన్నదానం చేసిన చిన్నారి

## -సత్యసాయి భక్తురాలి కుమార్తె సాయిదీక్షిత జన్మదినం నాడు గర్భవతులకు అన్నదానం

## -సత్యసాయి జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ విజయ శివారెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రిలో నారాయణ సేవ

గోరంట్ల, జనవరి 9 ప్రభాతవార్త



పూజలో పాల్గొన్న పుట్టినరోజు విద్యార్థి



జిల్లా అధ్యక్షురాలు విజయశివారెడ్డి చేతులు మీదుగా అన్నదానం

ఒక వ్యక్తి పుట్టిన రోజు అంటే ఎంతో ఆర్బాటం చేస్తూ తన హోదాను బయట ప్రపంచానికి చూపించుకునే విధంగా ఎంతో అట్టహాసంగా డబ్బును వృధా చేసేవాళ్లను చూస్తుంటాం, అయితే అందుకు భిన్నంగా శ్రీసత్యసాయిబాబా భక్తురాలు బేకరీ సునీత, విజయ్ కుమార్ దంపతుల కుమార్తె సాయిదీక్షిత పుట్టినరోజు వేడుకలు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం చేస్తూ గర్భవతుల మధ్య సాధారణంగా చేసుకోవడం అభినందనీయం. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో శ్రీసత్య సాయిబాబా సేవాదళ్ జిల్లా కోఆర్డినేటర్ విజయలక్ష్మి, శివారెడ్డి దంపతుల చేతుల మీదుగా గర్భవతులకు సాయిదీక్షిత తన పుట్టినరోజు కానుకగా పౌష్టికాహార భోజనాన్ని అందజేసి చిన్న వయసులోనే తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో శ్రీసత్యసాయిబాబా చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పలువురికి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ ఉపసర్పంచు సుబ్బరాయుడు, రత్నమ్మ, విజయమ్మ, సేవాదళ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

